భవిష్యత్తులో కూడా ఐక్యసంఘటనే ఆంధ్రోళనల నందర్భంగా తనపై జరిగే దాడులను ఎదుర్కొనేందుకు మార్క్సిస్టుపార్టీ 'వలంటీర్ దళాలను' ఏర్పరచుకోవాలని శ్రీ ఎ. కె. గోపాలన్ చేసిన హామీని స్వాగతిస్తూ, కమ్యూనిస్టుపార్టీ కూడా పార్టీ సభ్యులకు వంటి వాని ఏర్పాట్లకై వలంటీర్లను తయారు చేసుకోగలదని, అంటే శ్రీ ఎ. కె. గోపాలన్ సూచించినట్లు, వలంటీర్ దళాలను ఏర్పాటు చేయాలనటం తనకు ఆశ్చర్యంగా వున్నదని అన్నారు.

సభలు-సమావేశాలు

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం 30.9.67 న కనిగిరి పార్టీ ఆఫీసులో జరుగుతుంది. కడప్పలం కడపూ ఆ రోజు ఉదయం 9 గంటలకల్లా హాజరుకావాలని కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. హుసేన్ ప్రకటిస్తున్నారు.

* * *

గుంటూరుజిల్లా నర్సాపురం తాలూకా కడల పాడు పార్టీ మహాసభ సందర్భంగా 24.9.67 న బహిరంగసభ జరుగుతుంది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీపతి, నర్సాపురం తాలూకా సమితి కార్యదర్శి శ్రీ యం. అప్పిరెడ్డి. తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ బత్తుల ఆదాము, గ్రామశాఖ కార్యదర్శి శ్రీ యం. కోటిరెడ్డి ప్రసంగిస్తారు.

* * *

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం సెప్టెంబరు 29వ తేదీ సాయంకాలం 2గంటల నుండి 5వ తేదీ సాయంకాలం వరకు విజయవాడలో జరుగును.

ఎజెండా:

1. అవసరమైన భూమిస్వాధీనపర్చిన వ్యతిరేక అంశాలపై సమీక్ష.
2. మున్సిపల్ ఎన్నికల సమీక్ష.
3. పార్టీ మహాసభలు.
4. విశాలాంధ్ర సమస్యలు, లేవనెత్తిన సంగతులు
5. కూలీరేటు సంతకాల కార్యక్రమం

* * *

సెప్టెంబరు 25 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తిరువూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుంది. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ దానవ నాగభూషణరావు రాజకీయ నివేదిక యిస్తారు.

* * *

సెప్టెంబరు 27 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నూజివీడులో తాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం జరుగుతుంది. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ దానవ నాగభూషణరావు రాజకీయ నివేదిక యిస్తారు.

* * *

సెప్టెంబరు 28 వ తేదీ రాత్రి జగ్గయ్యపేట పట్టణ పార్టీ జనరల్ బాడీ సమావేశం జరుగుతుంది. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ దానవ భోజరావుగారు.

సైనికోద్యోగుల నల్లజెండాల ప్రదర్శన నేడే

హోం మంత్రిత్వశాఖ నిరసనకు నిరసనగా 50 వేలమంది ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

ఆర్మీ, వాయు, నావికా సైన్య విభాగాలకు చెందిన 50 వేల మంది సైనిక ఉద్యోగులు రేపటి నుండి నివాసాలయం ముందు ఆందోళన, నల్లజెండాల ప్రదర్శన చేయటానికి నిర్ణయించారు. సంఘాల సంప్రతింపుల యంత్రాంగం గంటోనూ, మంత్రివర్గ సబ్‌కమిటీలోనూకూడా తమకు ప్రాతినిధ్యం ఇవ్వనందుకు కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖపై నిరసనగా ఈ ఆందోళన జరుపదలచామని సామూహిక దళాల ప్రధాన కార్యాలయ సంఘం అధ్యక్షులు శ్రీ బిస్‌నాగ్ చౌదరి నేడు పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ప్రధాన కార్యాలయం పౌర ఉద్యోగులపై అధికారం వహిస్తున్న రక్షణ మంత్రిత్వ శాఖ సివిలియన్ ఉద్యోగుల సంఘ నిధులను కౌన్సిల్‌లో చేర్చుతుందని సిఫారసు చేసినా, దేశీయాంగ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణపై ఖరిని అవలంబిస్తోందని శ్రీ చౌదరి విమర్శించారు.

ఈ సమస్యపై కాంతియం చర్చిస్తానని ఉద్యోగుల సంప్రదింపుల హక్కును దేశీయాంగ మంత్రిత్వ శాఖ ఎత్తివేస్తూ నిర్లక్ష్యం చేస్తూనే వచ్చిందని ఆయన విమర్శించారు. అందువల్ల తప్పనిసరి తమ సంఘం రేపటి నుండి నివాసాలయం ముందు నల్లజెండాల ప్రదర్శన, నిరాహార దీక్షతో కూడిన కార్యక్రమాన్ని జరపవలసి వస్తుందని శ్రీ చౌదరి తెలియజేశారు.

ఆటో తీవ్ర అస్వస్థత

బ్రిటిష్ మాజీ ప్రధాని

లండన్, సెప్టెంబరు 21

బ్రిటిష్ మాజీ ప్రధాని అట్లీ తీవ్ర అస్వస్థతతో అస్పత్రిలో వున్నారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు

కోచాడు ఉన్నత పాఠశాల విద్యార్థుల సమ్మె

కోదాడు, సెప్టెంబరు 22

నల్గొండ జిల్లా హుజూర్ నగర్ తాలూకా కోదాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 19 వ తేదీన సమ్మె చేశారు.

ఆ పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయుడు శ్రీ అప్పయ్యను బదిలీ చేసినందుకు నిరసనగా సమ్మె జరిపారు. ఆయనను తిరిగి కోదాడు ఉన్నత పాఠశాలకు బదిలీ చేయాలని విద్యార్థులు డిమాండు చేస్తున్నారు.

ఆదే రోజున విద్యార్థులు ఊరేగింపుగా గాంధీసెంటర్‌లో సమావేశమయ్యారు.

శ్రీ అప్పయ్యను బదిలీ చేయకపోవటం హెడ్మాస్టర్ నిర్లక్ష్యమని కూడా విద్యార్థుల తరఫున తీర్మానం చేశారు. ఆయనను తిరిగి నియమించకపోతే తమ సంఘం రేపటి నుండి నివాసాలయం ముందు నల్లజెండాల ప్రదర్శన, నిరాహార దీక్షతో కూడిన కార్యక్రమాన్ని జరపవలసి వస్తుందని శ్రీ చౌదరి తెలియజేశారు.

వాషింగ్టన్, సెప్టెంబరు 21

జాన్సన్ నిక్సన్ సాయం విడుదల పెరగడమే కోరుతున్నట్లు ప్రకటించారు.

పుత్తూరు తాలూకా హరిజనులపై దురంతాలు

నేరస్తులపై కేసులు పెట్టామని శాసనసభలో ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాద్, సెప్టెంబరు 22

చిత్తూరుజిల్లా పుత్తూరు తాలూకా, పద్మికపాలెం గ్రామ హరిజనులపై, జరిగిన దాడుల సందర్భంలో 12 మందిని పోలీసులు అరెస్టుచేశారని కేసులు నమోదు చేయబడినాయని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఈ రోజు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ నల్లపనేని రామయ్య తెచ్చిన కాల్ ఎటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ 9 మంది హరిజనులకు దెబ్బలు తగిలాయనీ, సత్యమే చెప్పినట్లు హత్య ఏదీ జరగలేదని అన్నారు.

స్వర్ణ వేమయ్య అంతకుముందు తీర్మాన సందర్భంలో మాట్లాడుతూ కొంతమంది హరిజనులు, హరిజనుల ఇండ్లపై ఈ నెల 13 వ తేదీన దాడి చేసి అత్యాచారాలు చేశారని అన్నారు. 40 మంది హరిజనుల ఇండ్లు దహనం చేయబడినాయనీ, అనేకమందిని పనుకుని పదకొండు రహితంగా కొట్టారని అన్నారు.

స్థానికాధికారులు జరిపిన దర్యాప్తులో నిజానిజాలు లేవనీ, హరిజనుల రక్షణ విషయం పట్టించుకోవడం ప్రభుత్వం వున్నదా, లేదా అని అనుమానం కలుగుతున్నదని చెప్పారు.

దామరచర్లలో 144 వ సెక్షన్

శ్రీయుతులు నల్లపనేని, టి. నాగిరెడ్డి, పి. నరసింహారెడ్డి, పి. పాపిరెడ్డి, ఆర్. ఎం. నారాయణ, మరికొందరు తెచ్చిన షార్ట్ కాల్ ఎటెన్షన్ తీర్మానానికి ముఖ్యమంత్రి జవాబుచెప్తూ. ఆగస్టు 13 నుండి సెప్టెంబరు 12 వరకు నల్గొండజిల్లా దామరచర్లలో 144 వ సెక్షన్ అమలుజరపబడినదనీ, ఆ సమయంలో వ్యవసాయ కార్మికుల కు మధ్య తలెత్తిన వివాదం, ఉద్యోగులపై దాడులు జరగడం వల్ల ఈ చర్య తీసికున్నామని అన్నారు.

అక్కడికక్కడే ఆందోళన ప్రారంభించిన వ్యవసాయకార్మికులు, పనిలోకి వెళ్ళనందుకు కార్మికులకు అవకాశం కల్పించారని వాళ్ళు చెప్పారనీ, పనిలోకి పోలీసులు లాఠీతో కాపాడుతూ వ్యవసాయ కార్మికులను బలవంతగా పనిలోకి పంపారని అన్నారు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా వుందన్నారు.

పోలీసులు పక్షపాతంగా వ్యవహరించి, వ్యవసాయ కార్మికుల్ని మాత్రమే అరెస్టు చేసే స్థితికి దిగజారారని సర్దేపల్లి సత్యనారాయణ ఎదుర్కొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కోర్కెలు చేసుకోవడానికి కోరినా ఆయన కరణలేకపోయారని విమర్శించారు.

రాజకీయ పార్టీల ప్రోద్బలంతో, కార్మికుల ఆందోళన ప్రారంభించారని, రైతులకు ప్రభుత్వం రక్షణ కావాలని శ్రీ ఆర్. ఎం. పాలేకుండ, పి. రామచంద్రారెడ్డి అన్నారు.

పెనుగొండ, సెప్టెంబరు 21

తమ్మే జనరల్ ఎన్నికలలోగా అంటే 1972 కు ముందుగా తన్నుకుంటూ రాజకీయాలు నుండి విరమించాలని కాదు అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడిక్కడ ఒకసభలో మాట్లాడుతూ చెప్పారు.

రామన్నపేట, హుజూర్ నగర్ పర్యాలలో ప్రదర్శనలు

భూమిశిస్తు బిల్లుకు నిరసనగా

రామన్నపేట సెప్టెంబరు 22

అదనపు భూమిశిస్తు బిల్లుకు వ్యతిరేకంగా ఈ నెల 18 వ తేదీన నల్గొండ జిల్లా రామన్నపేటలో 1,500 ల మంది రైతులతో పెద్దప్రదర్శన జరిగింది.

ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి సర్దిమీటరు కడుకొని, అడుగుతూకాలు చేబూని దున్నుబాయుధాలతో దాదాపు 40 గ్రామాల నుండి వచ్చారు.

ఈ ప్రదర్శనకు జిల్లా రైతు సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి తాలూకా రైతు సంఘం అధ్యక్షులు శ్రీ యాదిపాల నర్సిరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ గుమ్మం యాదగిరి రెడ్డి, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ పులిపలుపు రామలక్ష్మయ్య జిల్లా గీత సంఘం కార్యదర్శి శ్రీ చెర్కు ఊరయ్యగౌడ్ నాయకత్వం వహించారు.

ప్రదర్శన జాతీయ కార్యాలయానికి చేరుకొన్న అనంతరం 4 వేల సంతకాలతో ఉన్న మెమోరాండాన్ని తహశీల్దారుకు సమర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో శ్రీ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భూమిశిస్తు బిల్లును విమర్శించారు.

హుజూర్ నగర్ లో

ఈ నెల 18 వ తేదీన నల్గొండజిల్లా హుజూర్‌నగర్‌లో భూమిశిస్తు బిల్లుకు నిరసనగా 200 మందితో ప్రదర్శన జరిగింది.

ఈ ప్రదర్శనకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీయుతులు చిరంజీవులు రామయ్య, అనుమాల లింగయ్య, వర్మ రామిరెడ్డి, రైతు సంఘం నాయకులు శ్రీయుతులు బోడా అప్పయ్య, వి. వెంకటరెడ్డి, ఎర్ర నారాయణరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీయుతులు అప్పల సీతారాములు, వెంకటరెడ్డి బూరుగోపాలం నాయకత్వం వహించారు.

ప్రదర్శన ఎర్రజండా ప్రదర్శనగా వీధులగుండా సాగి, తహశీల్దారు కార్యాలయానికి చేరుకొని తహశీల్దారుకు అదనపు భూమి శిస్తును ఉపసంహరించాలని, బంజరుకు పట్టాలివ్వాలని, ఆహార ధాన్యాల సరఫరా దుకాణాలను పెట్టాలనికోరుతూ మెమోరాండం సమర్పించారు.

ప్రదర్శన అనంతరం తహశీల్దారు కార్యాలయం ప్రక్కనే దానంలో జరిగిన బహిరంగ సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతలపూడి రాములు ప్రసంగించారు.

పర్యాలలో

వరంగల్‌జిల్లా నర్సంపేటలో ఈ నెల 15 వ తేదీన అఖిలపక్

భారత విమాన దళాధిపతి మాస్కో పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

భారత విమాన దళం ప్రధాన అధికారి ఎయిర్ మార్షల్ అర్జన్‌సింగ్ త్వరలో అతిథిగా మాస్కో పర్యటనకై బయలుదేరి వెళ్ళారు.

సోవియట్ రక్షణమంత్రి ఆహ్వానంపై ఆయన యీ యాత్ర తలపెట్టారు. సోవియట్ యూనియన్‌లో రెండువారాలపాటు వుంటారు.

మనదేశంలో సోవియట్‌రాయబార వికోలై సెగోవ్, భారత విమానదళ ప్రధాన సహాయ అధికారి శ్రీ రాజారామ్ తదితరులు ఆయనకు వీడ్కోలిచ్చారు.

ఫ్రాన్స్ సహాయానికి శ్రీ ఫక్రుద్దీన్ అభ్యర్థన

పారిస్, సెప్టెంబరు 21

పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో ఇరుదేశాల మధ్య సహకారం గురించి భారత పరిశ్రమల అభివృద్ధి వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, ఈరోజు ఫ్రాన్స్ పరిశ్రమల మంత్రి మోల్వయోగ్ గూజ్యార్డీను కలుసుకొని సంభాషణలు జరిపారు.

భారతఅభివృద్ధి పథకాలకు ఫ్రాన్స్ ప్రభుత్వం ఇతోధిక సహాయం చేయాలని అహ్మద్ కోరారు.

ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్, పెట్రో కెమికల్ పరిశ్రమల విషయంలో ఉభయ దేశాల మధ్య సహకారం గురించి ప్రస్తుతం పరిశీలన జరుగుతున్నది.

ఆహ్వానం

గౌతమి పుష్కరపుదర్శనం [రాజమండ్రి]లో మా గౌతమి పంపు పని చేయుట చూడండి!



పాలాకు స్థిరమగు పాయిలు, పుల్లీలు, ఆయిలు ఇంజిన్ పొర్వులు, మరియు అనేక రకములైన ఫాబ్రికేషన్ వర్కులకు మమ్ములను సంప్రదించండి!

ఉత్తరజిల్లాలలోను సబ్‌ఏజంట్లు కావలెను.

తయారు చేయువారు:

స్టాండర్డ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ

మధుగార్డెన్స్ ఈ మొగల్‌రాజపురం ఈ విజయవాడ-2.

Phones 4839 & 4840 ● Post Box 388

చిన్న పిల్లల పుస్తకాలు

1.	తిమూరు అతనిదళం		పేజీలు 88	రూ. 1.80
2.	బొమ్మల కథలు	ఎ. రాడ్‌లాన్	48	0.90
3.	చుక్ గెక్ అన్న దమ్ములు	అర్థా డి గ్రేడర్	50	1.50
4.	చిన్నారి కోడిపుంజు - బంగారి మేని గౌను	అ. ని. టాల్‌స్టాయ్	22	0-50
5.	ఇదేం పిట్ట?	వి. సుతీయేవ్	28	0-55
6.	పేర్వేరు చక్రాలు	..	16	0-35
7.	ఎవరు మ్యావ్ అన్నారు?	..	16	0.35
8.	మూడు ఎలుగులు	లియో టాల్‌స్టాయ్	24	0-50
9.	మాయగుర్రం - మేటిగుర్రం	యం. బాలబోవ్	20	0-50
10.	ఏడురంగుల పువ్వు	వి. కటాయేవ్	24	0-50

పోస్టేజి అదనం - ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్‌హౌస్-సుల్తాన్‌బజారు-హైద్రాబాదు.

ADMARK

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

R. O. C. No. ADV./45/EE/67 Dt. 13-9-67

టెండరు నోటీసు

దిగువ తెల్పిన పనులకు రిజిస్టర్డు కాంట్రాక్టర్లవద్దనుంచి సీల్డు టెండర్లు తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి కోరబడుచున్నవి. టెండర్లు టి. టి. దేవస్థానములు, తిరుపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి 25-10-1967 సా. 3.00 గం॥ లలోపున చేరునట్లు పంపబడవలెను. టెండరు డాక్యుమెంట్లు వాటి ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్‌లోగాని చెల్లించి ఆఫీసరును హామీపెట్టి టి. టి. దేవస్థానములు, తిరుపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి వద్దనుంచి టెండర్లు తీసికొనబడుటకు నిర్ధయించబడిన కడపటి తేదీకి పూర్వము పని దినములలో ఏ దినమునైనను పొందవచ్చును. ఎట్టి కారణములను తెల్పకుండ ఏ టెండరునూగాని, అన్నిటినిగాని నిరాకరించుటకు టెండరు అంగీకరించు అధికారి హక్కు రిజర్వు చేసికొని యున్నారు.

వరుస నెంబరు	పని పేరు	పని యొక్క విలువ	ధరావత్తు సొమ్ము డిపాజిట్	పని పూర్తి చేయవలసిన కాల వ్యవధి	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు
(1)	(2)	(3)	(4)	(5)	(6)
		రూ.	రూ.		రూ.
1.	టి. ఆర్. నెం. 88. తిరుమల వద్ద అతిథి గృహ నిర్మాణము (మిగిలిన పని)	3,10,000	7,300	ఒక సంవత్సరం	10
2.	టి. ఆర్. నెం. 90. తిరుపతి ఎస్. వి. స్కూలు. కాలేజి వద్ద ఒక లెక్చరర్ల క్వార్టర్సు నిర్మాణము	1,45,000	3,700	రిజా	10
3.	టి ఆర్. నెం. 91. భాటి సిమెంటు నంచుల అమ్మకపు	25,000	625	ఒక నెల	2

(సం) ఎస్. చెండ్‌రాజు,

వర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

రేడియో

ఆదివారం సెప్టెంబరు 24

శక 1889 ★ ఆశ్వయుజ 2

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారుధరలు; 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ - పిన్నియర్లకు; 7.30 హై. రిలే; 7.45 హిందీ పాఠము; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 బొమ్మరిలు 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 హైద్రాబాద్ వరకు; 1.30 అం. వా: 1.40 హి. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

3.00 'జయదేవ'- సంగీత నాటిక; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 'ముస్కురాహట్' కథాకాలక్షేపం; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్యబృందం; 6.25 ప్రకటనలు; 6.30 వంట సీసులు; 7.00 తె. వా; 7.15 తెలుగు కాలు; 7.30 పరస్పర వినోదిని; 7.45 మన సంస్కృతి ప్రవంతి; 7.50 చిత్ర తరంగిణి; 8.15 మిదునన్ - హిందీలో కార్యక్రమం; 8.30 శ్యామాశాస్త్రి కీర్తనలు; 9.00 అం. వా; 9.15 ఢిల్లీవుండి రిలే; 9.30 ఆంగ్లం; 9.45 హై. రిలే; 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-సంగీత స్వర్ణ - కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ; 7.30 'అమర వాణి'- సంస్కృత కార్యక్రమము; 7.45 సుగుణ సంగీత; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 మారెళ్ళ కేశవరావు - వయోలిన్; 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 రంగవల్లి- స్త్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన. లలిత సంగీతము; 2.15 బాల విహారం; 3.00 నాటిక - హి. రిలే; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడ వలె; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం. వా. ఉర్దూ; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యాపారసంబంధ విషయాలు; 7.00 తె. వా: 7.15 తెలుగు పాట; 7.30 మనుష్య పూరణం; 7.45 విషాద యాత్రలు - ప్రసంగం; 7.55 విరామ సంగీతం; 8.00 ఆంగ్లం; 8.15 తమాషపు పాట; 8.20 చిత్రసీమ; 9.00 అం. వా 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 ఆంగ్లం; 9.45 హి. సర్వోజినిదేవి - గాత్రం; 10.30 అం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

383.3 మీ. (900 కిలోసై)

సాయం 5.30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

సాయం 5.30 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసై.)

సాయం 5.30 నుండి రాత్రి 10.40 వరకు

హైద్రాబాద్ - (బి)

263 మీ (1060 కిలోసై.)

మధ్యాహ్నం: 2.00 చిత్రపటీ; 2.10 తె. వా: 2.20 సుగంధగీత; 2.30 బర్సోం కేరియే; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 వర్గం; 8.30 అరవింద గజేంద్ర గద్కర్ - వేణువు; 9.15 తె. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

411.3 మీ. (1420 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, సంగీతం; 6.40 అం. వా; 6.45 విరామసంగీతం 7.00 తె. వా: 7.15 అంజలి గీతం; 7.30 భక్తిగానం; 8.00 అం. వా 8.15 ఎస్. సి. సౌందరవల్లి - గాత్రం; 8.45 అలువిదుపు; 10.00 హిందూస్థాని; 10.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ రేడియో; 1.00 అంగ్లం; 1.30 అం. వా 1.40 హిం. వా 1.50 తె. వా; 2.10 జర్నాదవు నాటిక; 3.00 ప్రసార సమాప్తి.

(సాయంత్రం 5.30 నుండి 6.45 వరకు 80.98 మీటర్లపై గూడా)

సాయంత్రం 5.30 అంగ్లం; 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ రేడియోగ్రామ్; 6.15 విరామ సంగీతం; 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్య వార్తలు; 6.45 తె. ఎస్. సుశీల - గాత్రం; 7.00 తె. వా: 7.15 వాద్యసంగీతం; 7.30 గీతమాలిక; 8.00 తమిళ యావరం; 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 ఆంగ్లం; 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

అస్సాం రెవెన్యూ ఆదాయం 2,200 ఎకరాల మామిడి తోటలపాటు నాగాలు ఆక్రమించుకున్నారని అస్సాం రెవెన్యూ మంత్రి తెలిపారు.

రైల్వే హాకీ పోటీలు

డిశంబరు 15 నుండి ఖర్గపూర్‌లో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

రైల్వే హాకీ టోర్నమెంట్స్ ఖర్గపూర్‌లో డిశంబరు 15 నుండి 25 వరకు జరుగుతాయి

ఈటోర్నీ జరిగే జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలకు రైల్వే జట్టును ఈ పోటీల అనంతరం ఎన్నికచేస్తారు.

ఈత పోటీలకు సెలక్షన్లు

విజయవాడ, సెప్టెంబరు 22

ఆంధ్రప్రదేశ్ ఈత పోటీలకు సెలక్షన్లు అక్టోబరు మొదటివారంలో హైద్రాబాదులో జరుగుతాయని, ఆంధ్రప్రదేశ్ స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యస్. యమ్. జలాని అన్నారు.

కృష్ణాజిల్లా అసోసియేషన్ ఏర్పాటు సందర్భంలో ఆయన విజయవాడ వచ్చారు.

ద. కొరియా చేతిలో భారత్ పరాజయం

బాస్కెట్‌బాల్ పోటీలో

సియోల్, సెప్టెంబర్ 21

4. వ ఆసియా బాస్కెట్‌బాల్ పోటీల్లో భారత్ జట్టు దక్షిణకొరియా చేతిలో ఘోరంగా ఓడిపోయింది. మొదటి నుంచీ దక్షిణకొరియా జట్టుదే పై చేయిగా వుంది.

దక్షిణ కొరియా జట్టు అన్ని విధాలా మన జట్టుకంటే ఉత్తమంగా వుందని భారతజట్టుకు శిక్షణ యిచ్చిన తోనప్పాయ్ అన్నారు.

భారతీయ ఆటగాండ్లు పొడుగుకావటం వల్ల ఆమాత్రమయినా ఆడగల్గారు. బంతిని కంట్రోలు చేయటంలో పాటించవలసిన ప్రాథమిక విషయాలు కూడా భారతజట్టుకు తెలియదని ఈ పోటీలో తేలింది.

మొదటిపోటీలో సింగపూర్‌పై హాంకాంగ్ గెలుపొందింది.

దక్షిణకొరియా ప్రధాని చుంగ్ ఈ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. 10 దేశాలకు చెందిన 193 ఆటగాండ్రు ఈ పోటీలో పాల్గొంటున్నారు.

కుటుంబ నియంత్రణ నిర్బంధంచేసే యోచన లేదని కేంద్రమంత్రి ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 21

కుటుంబ నియంత్రణను నిర్బంధం చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ తుంద్రశేఖర్ నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు.

మహారాష్ట్రప్రభుత్వం ఆ విధమైన ప్రతిపాదన చేసిందని ఆ ప్రతిపాదనను న్యాయ మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని శ్రీ తుంద్రశేఖర్ అన్నారు.

నిర్బంధ పథకానికి తానుకూడా వ్యతిరేకినేనని, బచ్చికంగానే కుటుంబ నియంత్రణ జరగాలని తాను కోరుకుంటున్నానని అన్నారు.

దేశంలో మొత్తం 9 కోట్ల దంపతులున్నారు. వీరిలో 5 కోట్ల మందికి, ఒక్కొక్కరికి ముగ్గురికంటే ఎక్కువమంది పిల్లలున్నారు, ఇంతమందికి నిర్బంధంగా కుటుంబ నియంత్రణ చికిత్సచేయటం అవాస్తవమూ, అసాధ్యమూ అన విషయం.

కుటుంబ నియంత్రణ చికిత్స చేసుకున్నవారందరికి ఒక ట్రాన్సిస్టర్ ఇవ్వాలన్న తన వత్తిడాన్ని గురించి మాట్లాడుతూ 17 రూపాయలకు ఒక ట్రాన్సిస్టర్ కొన్నున ఇస్తానని హాంగ్‌కాంగ్‌కు చెందిన ఒక కంపెనీ వాగ్దానం చేసిందని, ప్రస్తుతం భారత్‌ప్రభుత్వాధికారులు హాంగ్‌కాంగ్‌వెళ్ళి అక్కడి కంపెనీతో చర్చలు సాగిస్తున్నారని శ్రీ తుంద్రశేఖర్ అన్నారు.

ఇద్దరు పిల్లలతర్వాత ఆపరేషన్ చేయించుకొనే కేంద్ర ప్రభుత్వోద్యోగులకు రెండు ఇంక్రిమెంట్లు ఇస్తారని, ముగ్గురు పిల్లల తర్వాత ప్రభుత్వంస్త్రీ ఉద్యోగినులకు ప్రసూతి సెలవు ఇవ్వబోదని శ్రీతుంద్రశేఖర్ అన్నారు

శ్రీ తార్లోక్ సింగ్‌కు ప్రణాళికా సంఘ సభ్యత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

శ్రీ తార్లోక్‌సింగ్ ప్రణాళికా సంఘసభ్యుడుగా నియమితులయ్యారు. ప్రణాళికాసంఘాన్ని బదులుపరు సభ్యులతో పునర్వ్యవస్థీకరణ జరిగింది.

తార్లోక్‌సింగ్ ప్రణాళికా సంఘ అధికారిగా 17 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. నేడాయన ప్రణాళికా సంఘ అధికారుల్లవద్ద, సిబ్బందివద్ద సెలవు తీసుకొన్నారు.

భారత ప్రణాళికా విధానంపై ఆయన కొన్ని పుస్తకాలు రాయాలని కూడా వ్రాయనున్నట్లు తెలుస్తోంది.

పంజాబ్ హర్యానా ముఖ్యమంత్రులకు చవాన్ లేఖలు

కలకత్తా, సెప్టెంబరు 21

చండీఘర్ భాషా సమస్య తదితర సరిహద్దు వివాదాల గురించి ప్రతిపాదనలతో పంజాబ్ హర్యానా ముఖ్యమంత్రులకు కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ లేఖలు పంపారు.

భారత్-పాక్ లమధ్య టెలిఫోన్ సంబంధాలు

చర్చలకు పాక్ సుముఖత

రావల్పిండి, సెప్టెంబరు 21

భారత-పాకిస్థాన్‌ల మధ్య టెలిఫోన్ సంబంధాలను పునరుద్ధరించే విషయమై చర్చలు జరపటానికి పాకిస్థాన్ ప్రభుత్వం సమ్మతించింది. ఉభయ దేశాల మధ్య టెలిఫోన్ సంబంధాలు 1965 లో బంద్ అయినాయి.

వరంగల్ వైద్యవిద్యార్థి మృతి

వరంగల్, సెప్టెంబరు 21

వరంగల్‌లోని కాకతీయ వైద్యకళాశాలలో ఎం. బి. బి. యస్. బదవ సంవత్సరం విద్యార్థి రియాజ్ అహమ్మద్ నేటి సాయంత్రం ఇళ్ళకు వెళ్ళి తెరువులో మునిగిపోయారు.

తన స్నేహితులతో కలిసి రియాజ్ అహమ్మద్ ఆ చెరువులో యీత కొట్టడానికి వెళ్ళినట్లు తెలుస్తోంది.

ఆయన భౌతిక కాయాన్ని పోస్టుమార్టంకి పంపారు.

పైరా సెకండరీ పాఠశాల విద్యార్థుల సమ్మె

పైరా, సెప్టెంబరు 22

కొన్ని కనీసకోర్కెల పరిష్కారానికై ఖమ్మంజిల్లా పైరా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు ఈ నెల 18వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు.

సమ్మెను విరమింపచేయడానికి పాఠశాల హెడ్మాస్టరు శత విధాల ప్రయత్నించి విఫలుడయ్యాడు.

సమ్మె చేసినందువల్ల తమకేమి నష్టం లేదని, విద్యార్థుల తరుపుకి విఘాతం కలగనున్నదని హెడ్మాస్టరు తెలియజేస్తున్నాడు.

పాఠశాల ఆవరణలోకి పోలీసులను రప్పించివచ్చి, సమ్మెకు పాత విద్యార్థులు కారణమని, వారిని ఆరేడు చేస్తానని ఆయన తెలియజేస్తున్నారు.

ఈ సమ్మెకు సానుభూతిగా గ్రామంలోని దుకాణాదారులు, హోటలు యజమానులు, మిల్లర్లు హర్తాల్ చేయడానికి సన్నద్ధులయ్యారు.

విద్యార్థుల కనీస కోర్కెలను త్వరలో పరిష్కరించని పక్షంలో విశాలరణమాలు సంధవిస్తాయని, దానికి చాలా దూరంలో హెడ్మాస్టరు అవుతారని విద్యార్థి కార్యాచరణ సమితి హెచ్చరిస్తున్నది.

ఖమ్మం కళాశాల విద్యార్థుల సమ్మె విరమణ

ఖమ్మం, సెప్టెంబరు 22

ఖమ్మం జిల్లా కలెక్టరు జోక్యం కలిగించుకొన్న పలితంగా ఖమ్మం కళాశాల విద్యార్థులు సాగిస్తున్న సమ్మెను ఈనెల 19 వ తేదీన విరమించారు.

ప్రిన్సిపాల్ యిచ్చిన వప్పిస్తాన్ ఉత్తర్వులను ఉపసంహరించుకొనటానికి ప్రిన్సిపాల్ అంగీకరించడంవలన సమ్మె విరమణ జరిగింది. (పి. టి)

ఆంధ్ర ఉక్కు-సంస్థ కార్మికుల సమ్మె :

మేనేజ్‌మెంటు అన్యాయాన్ని ఖండిస్తూ శ్రీ భద్రం ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబరు 21

ఆంధ్ర ఉక్కు సంస్థ మేనేజ్‌మెంటు అన్యాయాన్ని నిరసిస్తూ ఆకర్మాగారం కార్మికులు 400 మంది ఈ నెల 19 నుండి సమ్మె ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆంధ్ర ఉక్కు-సంస్థ కార్మికుల సంఘం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. . భద్రం పత్రికలకు ఈ క్రింది ప్రకటన విడుదల చేశారు.

"ఆంధ్ర ఉక్కు సంస్థ మేనేజ్‌మెంటు, తమ కర్మాగారంలో కార్మిక సంఘాన్ని నిర్వీర్యపరుచుటకు చేయుటానికి వివిధమైన దుష్ట విధానాలు కొనసాగించాయి. ఇందుకనుమిత్తమై ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలనుండి కార్మికులను దిగుమతి చేసుకొని, వారికి కర్మాగారం ఆవరణలోనే నివాసం కల్పించారు. ఆ విధంగా వారు కార్మిక సంఘం లేకపోవడంతో కార్మికులలో విభేదాలు సృష్టించగల్గారు.

"అయితే కార్మికులచే పని చేయించుకొనడంలో వారు కార్మిక శాసనాలను గాని, ఫ్యాక్టరీ చట్టాన్ని గాని ఏనాడూ లక్ష్యపెట్టలేదు. వాటిని అమలు జరపటానికి ఎట్టి ప్రయత్నమూ చెయ్యలేదు.

"కార్మికులచే వారంలోని అన్నిరోజులూ పనిచేయించు కున్నారు. కనీసం ఒక్కరోజైనా సెలవివ్వనైనా పాపాన పోలేదు. రోజంతా పనిగంటలనైనా ఇన్ని అని పెట్టకుండా, ఇష్టం వచ్చినంతసేపు పనికీలేయించుకున్నారు. అందుకు వేతనాన్నైనా, అదనపు పరిహారాన్నైనా చెల్లించలేదు.

"కనీసం కార్మికుల నుండి సేకరించిన మొత్తాన్ని సక్రమంగా ప్రావిడెంటు నందు, ఇ.ఎస్.ఐ.లో జమకడుతున్నారో లేదో అదీ అనుమానమే.

"సంస్థ కార్మికులు గాయపడితే వారిని తమ ఇష్టం వచ్చినట్లు పనిచేసుకు తీసుకున్నారు. అందుకు వేతనాన్నైనా, అదనపు పరిహారాన్నైనా చెల్లించలేదు.

"కనీసం కార్మికుల నుండి సేకరించిన గేట్లను ఎడుగుగా ఉన్న ఖాళీ స్థలంలో నిప్పులపెరిగే ఎండలో మాడుతూ, ఒణికించే వానలోతడుస్తూ సమ్మెను కొనసాగిస్తున్నారు.

విజ్ఞప్తి

"కాబట్టి ప్రభుత్వం యీ విషయంలో వెంటనే చర్య తీసుకొని ఆ సంస్థ యజమానులు దేశపు జాతీయతను మన్నించేటట్లు చెయ్యాలని మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

యజమానుల కిరాతకచర్యలను ఖండించినా యిస్తూన కోర్కెలకై పోరాడుతున్న ఈ కార్మికులను బలవర్చి సహకరించవలసిందిగా ఇతర కార్మిక సంస్థలకు కూడా మేం విజ్ఞప్తి చేస్తున్నాం."

మాజీ రాజాల ఆస్తులపై పన్ను విధించే హక్కు

కార్పొరేషన్ మేయర్ల కౌన్సిల్ సూచన

తిరువనంతపురం, సెప్టెంబరు 21

మాజీరాజాల ఆస్తులపై పన్ను విధించే హక్కును మునిసిపల్ కార్పొరేషన్లకు అధికారం యివ్వాలని మేయర్ల అఖిల భారత కౌన్సిల్ సమావేశం నేడు ఒక తీర్మానం చేసింది. పై సమావేశం రెండు రోజులు జరిగింది.

పట్టణ మునిసిపల్ కార్పొరేషన్ల ఆర్థిక వనరులను అభివృద్ధిపరచే చర్యలగా జరోదా, హైదరాబాదు మహానగరాలపై తీర్మానమును, కలకత్తా మేయరు ప్రవేశపెట్టిన పట్టణ కార్పొరేషన్‌ల ఆర్థిక వనరుల తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంలో చేశారు.

పట్టణ కార్పొరేషన్ల ఆర్థిక వనరుల అభివృద్ధికి అవసరమైన కేంద్ర సహాయం రాజ్యాంగానికి విరుద్ధ విద్యాలయ గ్రాంట్స్ కమిషన్‌పద్ధతుల్లో ఒక కమిషన్‌ను ఏర్పాటు చెయ్యాలని కౌన్సిలర్ కార్పొరేషన్ నిర్వాహకుడు ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

ప్రాదేశికదళాలవున్న కార్పొరేషన్లకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కనీసం రు. 50 లక్షల గ్రాంటు యివ్వాలని జోధపూర్ మేయరు ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

వచ్చే కౌన్సిల్ సమావేశం జరోదాలో జరుగుతుంది.

రాజస్థాన్‌లో మరో స్వతంత్రపార్టీ సభ్యుడు కాంగ్రెస్‌లో ప్రవేశం

జైపూర్, సెప్టెంబరు 22

స్వతంత్రపార్టీ టిక్కెట్‌పై రాజస్థాన్ శాసనసభకు ఎన్నికయినవ్యక్తి శ్రీ శ్రీరామ్ కాంగ్రెస్‌లో చేరారని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రకటించింది.

దీనితో 184 సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్‌బలం 106కి పెరిగింది.

వప్పిస్తాన్ అనేవి ఎన్నికలపై తర్చలు జరపడానికి జోధ్‌పూర్ రాజ మొన్న పాకిస్థాన్ వచ్చారు.

హనోయ్‌పై విమానదాడుల స్వస్తికి అమెరికా తిరస్కృతి

ఐరాస సమావేశంలో గోల్డ్‌బర్గ్ ప్రసంగం

సారాంశం యిదేనని పి. టి. ఐ. విలేకరి వ్యాఖ్య

న్యూయార్క్, సెప్టెంబరు 22

ఉత్తరవియత్నాంపై విమానదాడులను బేషరతుగా మొదట నిలిపివేయటానికి అమెరికా అంగీకరించదనేదే నిన్నటి ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ సమావేశంలో అంతర్జాతీయ వ్యవహారాలపై అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ చేసిన ప్రసంగం సారాంశం అని పి. టి. ఐ విలేకరి శ్రీ రాఘవన్ వ్రాశారు

ఇది తన వ్యక్తిగత అభిప్రాయం కాదనీ ఐ.రా.స పరిశీలకులందరి అభిప్రాయ మని ఆయన నొక్కివక్కాణించారు. "అమెరికా బాంబు దాడుల్ని ఆపితే శాంతి సంప్రదింపులు ఖచ్చితంగా ప్రారంభమవుతాయనీ ఉత్కంఠగాని. మరొకమాటగాని వ్యక్తంగా చూపే యువ్వగలరాయని గోల్డ్‌బర్గ్ తన ప్రసంగంలో ప్రశ్నించిన సంగతిని స్పష్టపరిచారాయన.

అమెరికా బాంబుదాడుల్ని ఆపితే, హనోయ్ కూడా వెంటనే కాల్పుల్ని ప్రయత్నిస్తుందని, చూడాలని గోల్డ్‌బర్గ్ అన్నారు.

గోల్డ్‌బర్గ్ ఐ.రా.స.లో చేసిన ప్రసంగాన్ని అమెరికా విదేశాంగమంత్రి డీన్. రస్క్. రక్షణ మంత్రి మెక్ నమారాలు బాగా మెచ్చినట్లు తెలుస్తోంది.

వియత్నాం సమస్యను రాజకీయంగా పార్శ్వ యిచ్చినంత త్వరలో పరిష్కరించాలనే అమెరికా కోరుకున్నదని గోల్డ్‌బర్గ్ అన్నారు.

అయితే దక్షిణ వియత్నాం తరహాల్లను కాపాడు కోవటం కోసంచేసే పోరాటానికి అమెరికా సహాయ పడటానికి కృతనిశ్చయమై వుందన్నారు.

చైనా సరిహద్దులో దాడులకు రిపబ్లికన్ సెనేటర్ నిరసన

చైనా సరిహద్దులకంటా వెళ్ళి ఉత్తర వియత్నాం రవాణా మార్గాలమీద బాంబులు వేసే జాన్సన్ ప్రభుత్వ విధానాన్ని రిపబ్లికన్ సెనేటర్ థామస్ కెర్రీ ఈరోజు ఖండించారు.

ఈసారి వచ్చే ఎన్నికల్లో రిపబ్లికన్‌వారే తరవున అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేసే అవకాశముంది.

జాన్సన్ తన విధానాన్ని మరోసారి పరిశీలన చేసుకోవాలని కోరారు. జాన్సన్ అనుసరించుకున్న విధానంవల్ల చైనాతో అమెరికాకు పోరాటం సంభవించవచ్చునని హెచ్చరించారు.

5 లక్షలమంది అమెరికా సైనికులు, పశ్చిమ కొరియా దళం, వేలాది యుద్ధవిమానాలు వియత్నాంలో. ఉత్తర వియత్నాంల దారి నుండి దక్షిణ వియత్నాం రక్షింపలేక పోతున్న తరుణంలో, చైనాతో పోరాటానికి

హైఫాంగ్‌పై 7 విమానాల కూల్చివేత

హనోయ్, సెప్టెంబరు 21

హైఫాంగ్‌పై దాడికివచ్చిన అమెరికన్ విమానాలను ఏడింటిని నిన్న ఒక్కరోజున ఉత్తర వియత్నాం కూల్చివేసింది.

విమాన నిర్వంసక మిస్సైలీల సహాయంతో నాల్గు విమానాలను ఉత్తర వియత్నాం భద్రతా దళాలు మొదటి దాడి సందర్భంలో కూల్చివేశాయి. రెండో దఫా దాడి సందర్భంలో ఉత్తర వియత్నాం మిగ్ విమానాలు అమెరికా విమానాలతో ఆకాశ యుద్ధం చేసి మూడింటిని కూల్చివేశాయి

దీనితో ఉత్తర వియత్నాంపై కూల్చివేయబడిన అమెరికా యుద్ధ విమానాల సంఖ్య 3917 కు పెరిగింది.

ఉత్తరవియత్నామీకు సరుకులు చేరవేసే నౌకలపై ఆంక్షలు

అమెరికాచే

వాషింగ్టన్, సెప్టెంబరు 21

ఉత్తర వియత్నాం రేవులకు సరుకులు రవాణా చేస్తున్నందుకు ఒక పోలిష్ నౌక పైన, రెండు బ్రిటిష్‌నౌకల పైన నేడు అమెరికా ఆంక్షలు విధించింది.

అమెరికా ప్రభుత్వ సరకులను ఆ నౌకలు చేరవేయ రాదని నిషేధం విధించింది.

కావలెను

"జాన్" టీదీలను అమ్మడానికి గుంటూరుజిల్లాలో ఏజెంటు కావలెను. ఆసక్తి కలవారు వ్రాయండి.

వివరములకు:

పోస్టు బాక్సు నెం. 125 గుంటూరు

క్రొత్తది!

టినోపాల్ యొక్క మితవ్యయ ప్యాక్

'బాల్టికి వంటోటు పొట్లమంతో.

'కెన్నుల్ ప్యాక్'లో సూచ లభ్యమౌతుంది.

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్

తయారుదారు: సిబా లిమిటెడ్, బొంబాయి-1.

sept 31/67 TL

ఉచిత బహుమతులు పొందండి!

రాజమండ్రి గోదావరి పుష్కర ఎగ్జిబిషన్‌లో

చాంపియన్ పెన్

స్టాలు (నం. 9 చెట్టు) విజ్ఞప్తి

చాంపియన్ పెన్ కొన్న ప్రతి ఒక్కరికి ఒక ఇంక్ పిల్లర్ ఒక బహుమతి కూపను ఇస్తాము.

ఎగ్జిబిషన్ ఆఖరు రోజున ప్రయిజు డ్రా తీసి క్రింది బహుమతులు ఇవ్వబడును.

1. రాలీ సైకిలు
2. ఉషా కుట్టుమిషను
3. సోనా కుమ్